విశాఖపట్టణం
శుక్రవారం 15 ఆగస్టు 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in  సంపుటి: 8  సంచిక: 195  వెల: రూ.5/-  పేజీలు: 8


Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## భారీ నుంచి అతి భారీ వర్షాలు

మధ్య కోస్తా జిల్లాలకు ప్రమాద ఘంటికలు

శ్రీశైలం, ప్రకాశం, కృష్ణా బ్యారేజీలకు వరద నీటి ప్రవాహం

జలాశయాల్లో ప్రమాద హెచ్చరికలు



2



## ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం

ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్

ద్రవ్యోల్బణం తగ్గుముఖం.. బలంగా ఆర్థిక వ్యవస్థ

స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

ప్రత్యేకప్రతినిధి, జయజయహే:

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం ..మిగతా 3లో

# ఈసీకి సుప్రీం షాక్

తొలగించిన 65 లక్షల పేర్లను ప్రచురించండి

మరణించిన 22 లక్షల మంది వివరాలు వెల్లడించండి

19వ తేదీ లోపు వివరాలు ఇవ్వండి.. ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం

బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ




ప్రత్యేకప్రతినిధి, జయజయహే:

ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖల్కెన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడిరచలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి ..మిగతా 3లో




# నవ భారత్ థీమ్

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేకం.. ఎర్రకోట వద్ద భారీగా ఏర్పాట్లు

ప్రత్యేకప్రతినిధి, జయజయహే : స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు యావత్ భారతావని సిద్ధమైంది.. దేశంలో మొదటగా జెండా ఎగిరే ఎర్రకోట సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఎర్రకోటపై 12వ సారి భారత ప్రధాన మంత్రి హోదాలో నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. సుసంపన్న.. సురక్షిత.. సాహసోపేత నవ భారత్ సాకారమే లక్ష్యంగా భారత్ తన 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరగనుంది. ఎర్ర కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ ప్రజలనుద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. వికసిత భారత్-2047 స్వప్న సాకారంపై ప్రభుత్వ దృక్కోణానికి అనుగుణంగా దేశం వేగంగా ముందంజ వేస్తున్న నేపథ్యంలో 'నవ భారత్' ఇతివృత్తంగా ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. నవ భారత్ నిరంతర వృద్ధిని గుర్తుచేసుకుంటూ పురోగమన పథంలో దేశం మరింత వేగం పుంజుకోగలిగేలా ..మిగతా 2లో

## నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్

మరో పథకానికి మోడీకి శ్రీకారం

వచ్చేవారం శ్రీకారం

7.50 లక్షల హెక్టార్ల భూమిలో

స్థిరమైన వ్యవసాయమే లక్ష్యం



ప్రత్యేకప్రతినిధి, జయజయహే

దేశంలో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే వారం ఒక పెద్ద మిషన్‌ను ప్రారంభించబోతున్నారు. 7.50 లక్షల హెక్టార్ల భూమిలో స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, 1 కోటి మంది రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుని రూ.2,481 కోట్ల కార్యక్రమాన్ని ..మిగతా 2లో

# టీడీపీ హవా..!

పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో విజయభేరి

పులివెందుల వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు

హైకోర్టులోనూ వైసీపీకి చుక్కెదురు



ప్రత్యేకప్రతినిధి, జయజయహే

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు ఉపఎన్నికను ఆగస్టు 12వ తేదీన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పులివెందుల టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ రెండు స్థానాలను నుంచి వైసీపీ తరఫున బరిలో దిగిన హేమంత్ రెడ్డి(పులివెందుల) డిపాజిట్ కోల్పోగా.. ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి (ఒంటిమిట్ట)కి 6,513 ఓట్లు వచ్చాయి. ఇక పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో 74 శాతం ఓటింగ్ ..మిగతా 3లో



## జమ్మూకశ్మీర్‌లో పెను విషాదం

క్లౌబ్ బరస్‌లో 46 మృతదేహాలు లభ్యం

167మందిని కాపాడిన సహాయక సిబ్బంది

వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడి

మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం

శ్రీనగర్, జయజయహే

జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. మృతుల సంఖ్య అంతకంతకూ పెరిగే అవకాశంఉందని భావిస్తున్నారు. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల ..మిగతా 2లో

# ఈసీకి సుప్రీం షాక్

**మొదటి పేజీ తరువాయి...**

వెల్లడిరచలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మిరీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది.



బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంత్కెనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖల్కెన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి.

రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడిరచలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు- ఈసీ వెల్లడిరచింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.



# జాయ్ జమీమా మళ్ళీ అరెస్టు

## ఓ కేసులో బెయిల్ రాగానే మరోసారి

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే :**

జాయ్ జమీమా కేరాఫ్ వైజాగ్. అందంతో వల వేసి లోకల్ నుంచి ఎన్ఐఆర్‌ల వరకు ఉచ్చులో దింపి వసూళ్లకు పాల్పడే జమీమా మళ్లీ అరెస్ట్ అయింది. ఇప్పుడు పోలీసుల రిమాండ్‌లో ఉంది. పలుకుబడి ఉన్న వాళ్లు, ఉన్నత వర్గాలు, బిజినెస్‌మెన్లను ట్రాప్ చేసి, మత్తు మందు ప్రయోగించి, ఏకాంత ఫొటోలతో బెదిరింపులకు పాల్పడ్డటం జమీమ్ స్టయిల్ ఆఫ్ చీటింగ్. అలా పెద్ద మొత్తంలో వెనకేసినట్టు జమీమాపై అభియోగాలు ఉన్నాయి. విశాఖలోని నాలుగు వేర్వేరు పీఎస్‌లలో జమీమాపై కేసులు నమోదయ్యాయి. ఈ మధ్యే బెయిల్‌పై విడుదలైన జమీమాను, మరోసారి అరెస్ట్ చేశారు పోలీసులు. గతంలో వెస్ట్ బెంగాల్‌కి చెందిన వ్యక్తిని మోసగించిన కేసులో చాలామంది జమీమాకు సహకరించినట్టు పోలీసులు గుర్తించారు. ఇందులో భాగంగానే ఫారెస్ట్ అధికారి వేణు భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. హనీ ట్రాప్ కోసం జమీమా ప్రత్యేకంగా ఓ గ్యాంగ్‌ను మెయిన్‌టెయిన్ చేస్తోంది. ఇప్పుడా ముఠా మూలాలన్నింటిని వెలికితీసే పనిలో పడ్డారు పోలీసులు. జమీమా బాధితులు విశాఖతోపాటు ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆమె వల్ల జీవితాలు నాశనం అయ్యాయని.. కొందరు ఆత్మహత్యయత్నాలు కూడా చేసినట్లు తమ వద్ద సమాచారం ఉందంటున్నారు పోలీసులు. సమాజంలో మర్యాద పోతుందని ఇంకా చాలామంది బాధితులు ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నారని.. వారు బయటకు వస్తే వివరాలు గోప్యంగా ఉంచి.. ఆమెపై కేసు నమోదు చేస్తామని.. విశాఖ సీపీ శంకబ్రత బాగ్చి వెల్లడించారు.



# మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్రం

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోందంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు. దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ కల్యాణ్ సూచించారు. నుదిటి సింధూరం చూసి కాల్చి చంపేసే ఉగ్రమూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారతదేశం చేరుతున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢ నాయకత్వంలో రక్షణపరంగానే కాకుండా ఆర్థికంగా పటిష్ట స్థితిలో ఉంటూ.. అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యతని పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.





# గర్భిణి దారుణ హత్య

## గొంతు నులిమి, పీకకోసి హతం

## సబ్బవరంలో ఘటన.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

సబ్బవరం మండలం బంజరి వద్ద గుర్తు తెలియని మహిళను హత్య చేసి కొంతమంది దుండగులు కాల్చిపడేశారు. ఆమె గర్భవతీగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా పరిశీలించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తనిఖీలు చేపట్టారు. హతురాలి వయసు 32 నుంచి 35 సంవత్సరాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాళ్లు చేతులు కట్టేసి పీక నులిమి చంపేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పోలీసులను వివరాల అడిగి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలుసుకున్నారు. హత్య కేసును ఛేదించేందుకు పోలీసు బృందాల అన్వేషిస్తున్నాయి.

# టీడీపీ హవా..!

**మొదటి పేజీ తరువాయి...**

నమోదైంది. అయితే, తాజాగా హైకోర్టు తీర్పుతో వైసీపీ నేతలకు షాక్ తగినట్లు అయ్యింది. వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ అగ్రనాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరోసారి షాక్ ఇచ్చింది. పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించిన వైసీపీ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు కొట్టివేసింది. పులివెందులలో 15, ఒంటిమిట్టలోని 30 జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసిది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉపఎన్నిక రీపోలింగ్ అంశంపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది. అయితే ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని పేర్కొంది.

# ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు


**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి



పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే

చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్యం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉ ంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం-2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం÷-ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.



# కుక్కల బెడద నుండి కాపాడండి

## - పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

## - అధికారులు స్పందించాలని కోరుతున్న ప్రజలు

**శ్రీకాళహస్తి,జయజయహే.**

పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైంది.కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణ పరిధిలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు,ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలకు, కళాశాలలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు, కొన్ని వీధుల్లో కుక్కలు వెంబడి కరుస్తూ ఉండడంతో ఆసుపత్రి పాలవుతున్నారు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులను వెంబడించి కరుస్తున్నాయి,దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.గ్రామాల్లో కుక్కల సంతతి పెరిగింది. గతంలో మున్సిపాలిటీల పరిధిలో కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడం లాంటివి చేసేవారు. ప్రస్తుతం ఆ తరహ చర్యలు కనిపించడం లేదు.కుక్కలను చంపకుండా వాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖాలాలు లేవు.గురువారం పట్టణంలోని కైకాల వీధిలో ఓ వ్యక్తిపై కుక్కలు దాడికి యత్నించగా స్థానికులు కాపాడారు.ఇందులో ఎక్కువగా చిన్నారులే ఉన్నారు.ఆరు బయటకు ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులను, దుకాణాలకు తినుబండరాల కోసం వెళ్తున్న వారిని వెంటాడి గాయపరుస్తున్నాయి ,కుక్కలను చంపవద్దని అధికారులు చెబుతున్నా వాటి సంతానం వృద్ధి చెందకుండా ఆరోగ్యశాఖ, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమన్వయంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

### రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు




దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు-చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు

చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు- చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహ్వలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుటేజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

## ఎందరో సమరయోధుల త్యాగఫలం

# ఇనాటి స్వాతంత్ర్యం

### ( 79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా)



వలస పాలన నుంచి మనకు విముక్తి కలిగించి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టేందుకు ఎన్నో కష్టనష్టాలకు వోర్చి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసిన అసంఖ్యాక సమరయోధులను, విప్లవవీరులను ఈ సందర్భంగా స్మరించుకుందాం. బ్రిటిష్ పాలన నుండి భారత దేశాన్ని విడిపించడానికి, దేశం స్వేచ్ఛా వాయువులను పీల్చుకోవడం కోసం తమ ప్రాణాలను ధారపోసిన మహనీయులు చేసిన త్యాగాలను ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. మన జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు సాగిన ఉద్యమం విజయవంతం కావడానికి, సమాజంలోని అసమానతలు తొలగించేందుకు జరిగిన వీరోచిత పోరాటం. సుదీర్ఘమైన కాలంతో పాటు ప్రజల అనేక పోరాట రూపాల ద్వారా ఉద్యమించడంతో 1947 ఆగస్టు 15 వ తేదీన భారతావనికి స్వాతంత్ర్యోదయమయింది. పరాయి పాలన అంతమయింది. దేశమంతా సంకెళ్ళను తెంచుకుని స్వేచ్ఛా భారతం ఆవిర్భవించింది. భారత దేశం దాని చరిత్రలో మౌర్య సామ్రాజ్యం, మొఘల్ సామ్రాజ్యం వంటి అనేక సామ్రాజ్యాల క్రింద ఏకీకృతమైంది. భారత దేశంలో కేంద్రీకృత పరిపాలన చాలా కాలం పాటు కొనసాగినప్పటికీ, యుగయుగాలుగా ఏకత్వ భావన ఉంది. మొఘల్ పాలన ముగింపుతో, భారత దేశం వందలాది రాచరిక రాష్ట్రాలుగా విడిపోయాయి. మొఘల్ సామ్రాజ్యం పతనంలో కీలక పాత్ర పోషించిన బ్రిటిష్ వారు రాచరిక రాష్ట్రాలపై నియంత్రణను కలిగి ఉన్నారు. బ్రిటిష్ ఇండియన్ సామ్రాజ్యాన్ని సృష్టించారు. అయినప్పటికీ చాలా మంది భారతీయులు దోపిడీ, విదేశీ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బ్రిటిష్ వారు తమ వలస ప్రయోజనాలకే ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, ప్రపంచంలోని ధనిక దేశాల్లో ఒకటిగా ఉండాల్సిన భారత దేశ సంపదను విచ్చలవిడిగా దోచుకొని దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీశారు. మన దేశంలోనే మనల్ని బానిసలుగా చేసుకొని అరాచకం సాగించారు. భారత దేశాన్ని కేవలం మార్కెట్‌గా మాత్రమే పరిగణిస్తున్నారని విద్యావంతులైన భారతీయులు గ్రహించారు. వారు భారతదేశ రాజకీయ స్వాతంత్ర్యం కోసం వాదించారు.భారత దేశాన్ని బ్రిటిష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ 18వ శతాబ్ది చివరకు దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకు వచ్చారు. 19వ శతాబ్ది తొలి నాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. చివరకు 1857లో మొదటి సారిగా విదేశీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది. బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమైంది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి భారత సిపాయిలు, రాజులు అందులో ఓడిపోయారు. ఇది ఒక దురదృష్టకర సంఘటన. మన దేశం స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘ పోరాటాన్ని సాగించింది.1858 వరకు భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుండి వారి గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారు. 1858లో బ్రిటిష్ రాణి భారత సామ్రాజ్యధి నేత్రి అయ్యాక దేశం బ్రిటిష్ పాలన కిందకి వచ్చింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు మన దేశాన్ని పాలించిన బ్రిటిష్ వారికి భారతీయ పాలన అప్పగించబడింది.రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత బ్రిటన్ బలహీనపడటం ప్రారంభించింది, భారత దేశం చివరకు స్వేచ్ఛను పొందింది. భారత దేశ స్వాతంత్ర్య పోరాటం ప్రపంచంలోనే అత్యంత అహింసాయుత ప్రచారం అయినందున ఇది ఎల్లప్పుడూ ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా ఉంది. స్వాతంత్ర్య దినోత్సవ చరిత్ర బ్రిటిష్ వలస పాలకులు భారత్‌కు 1947 ఆగస్టు 15న స్వాతంత్రం ఇచ్చారు. అయితే అంతకుముందే జులై 4 1947న బ్రిటిష్ పార్లమెంట్‌లో ఇండియన్ ఇండిపెండెన్స్ బిల్‌ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత జులై 18 1947లో ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ రూపొందింది. తప్పనిసరి పరిస్థితుల్లో బ్రిటిష్ ప్రభుత్వం భారత్‌లో అధికారాన్ని వదులుకుంది.ఆగస్టు 15 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం లభించింది. నాటి నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జెండా వందనం చేసి భారతీయులంతా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. భారత జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్య రూపొందించారు. ఆగస్టు 15 1947న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్య భారతంలో తొలిసారి రెడ్ ఫోర్ట్‌లోని లాహోరీ గేటు వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. భరత మాతను ఈ రోజు బ్రిటిషర్ల కాలనీ అంతం అయిన జ్ఞాపకార్థం. 200 ఏళ్ల తర్వాత బ్రిటిష్ వారు దేశం విడిచి వెళ్లిపోయారు. ఎందరో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహనీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారు.అందులో చక్రవర్తులు, సాయుధ వీరులు, యువకులు. 1947 నుండి ప్రతి సంవత్సరం, ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం నిజమైన స్ఫూర్తిని నింపుతుంది.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిలబడి భారత దేశాన్ని వలస పాలన నుండి విముక్తి చేయడానికి తమ జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి. స్వాతంత్ర్య సాధించడానికి మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరు కాదు ఇద్దరు కాదు ఇలా ఎంతో మంది సమర యోధులు వారి ప్రాణాలకు సైతం తెగించి పోరాడారు. బ్రిటిష్ వారిని ఎదిరించినందుకు ఎంతో మంది జైల్లో మగ్గిపోయారు, చాలా మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఆ సమరయోధులు త్యాగ ఫలితమే. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అలాంటి గొప్పవీరులకు వారి త్యాగాలకు కృతజ్ఞతలు తెలుపుకుందాం. భారత దేశంలోని ఇతర పౌరులలో జాతీయ భావాన్ని వ్యాప్తి చేయడానికి ఇది జాతీయ కార్యక్రమం. ఇది ప్రతి పౌరునిలో గర్వం, దేశభక్తి భావాన్ని కలిగిస్తుంది. స్వాతంత్ర్యం సాధించడం ఎంత ముఖ్యమో వచ్చిన స్వాతంత్ర్యాన్ని సరిగా ఉపయోగించుకోవడం కూడా అంతే ముఖ్యం. మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళులు. భావి స్వర్ణ భారతానికి మన వంతుగా బాధ్యత వహిద్దాం. డా. బిఆర్ అంబేద్కర్ అన్నట్టుగా దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు.. మనం తినే ఒక్కో మెతుకు ఎంతో మంది త్యాగ ఫలితం అని గుర్తుంచుకోవాలి. ఈ ఒక్క రోజే కాకుండా వారికి పోరాట స్ఫూర్తి నిరంతరం మన గుండెల్లో ఉండాలని ఆకాంక్షిస్తూ పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



ఎన్.సీతారామయ్య
9440972048

# ఆత్మవిమర్శ చేసుకునే సమయమిది

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు



నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.



## 16నే శ్రీకృష్ణాష్టమి పర్వదినం

### పండితుల నిర్ణయం

శ్రీకృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నానే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపుకోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు. అయితే వైష్ణవాలయాల్లో మాత్రం అష్టమి తిథితో పాటు,రోహిణీ నక్షత్రం కూడా ఉండాలని అంటారు. అందుకే ప్రధాన వైష్ణవాలయాలతో పాటు, వైష్ణవ సంప్రదాయకులు అంతా సెప్టెంబర్‌లో గోకులాష్టమిని జరుపుకోబోతున్నారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్న ప్రసాదం పథకానికి 36 ఏళ్లు పూర్తి

సింహాచలం (జయ జయహే)





సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాదం పథకం 36 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 37వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. 1989 ఆగస్టు 14న, దేవస్థానం ఉద్యోగులు మొదటి విరాళంగా రూ. 50,000/- రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభించారు. దాతల ఉ దారత, ఉద్యోగుల కృషి, మరియు భక్తుల ప్రేమాభిమానాలతో ఈ పథకం నిరాటంకంగా కొనసాగుతూ లక్షలాది మంది భక్తులకు రుచికరమైన అన్నప్రసాదం అందిస్తోంది. ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులవుతున్నారు. 37వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రత్యేకంగా భక్తులకు చక్ర పొంగలి, బూరి, పులిహోర, రైస్,పప్పు, కూర, సాంబారుతో కూడిన రుచికరమైన అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహక అధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వాహక అధికారులు వాడ్రేవు రమణమూర్తి, కె. తిరుమలేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యవేక్షణ అధికారి ,పాలూరి నరసింగరావు, సీనియర్ సహాయకులు రేవతి దేవి పర్యవేక్షణలో భక్తులకు అన్న ప్రసాదం ప్రత్యేక శ్రద్ధతో పంపిణీ చేసారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు నిరంతరం సహకారం అందిస్తున్న దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దాతల సహకారం వల్లే ఈ పవిత్రమైన కార్యక్రమం 36 ఏళ్లుగా నిరాటకంగా కొనసాగుతుందని పేర్కొన్నారు




## ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

విశాఖపట్నం (జయ జయహే)

గురువారం ఉదయం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) ఆధ్వర్యంలో జైల్ రోడ్డు వద్ద విద్యార్థులతో తిరంగా ర్యాలీ నిర్వహించినట్టు ఏబీవీపీ విశాఖ జిల్లా కన్వీనర్ ఉమ్మిడి నితిన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ ఏసిపి లక్ష్మణ మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాన్ని నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తులుగా మారాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ప్రసాద్, జోనల్ ఇన్చార్జులు ధనుష్, విష్ణు వర్ధన్ మరియు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జనసేన కార్యాలయం ప్రారంభం

కొత్తవలస (జయ జయహే)

కొత్తవలస మండలం లో నూతన జనసేన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది గురువారం ఉదయం 5గంటలకు పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం కొత్తవలస మండలం జనసేన నాయకులు గొరపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కొత్తవలస మండలంలో ప్రతి జనసైనికులకు నూతన కార్యాలయం లో సేవలకు అందుబాటులో ఉంటామని తెలిపారు, ఈ కార్యక్రమంనికి జనసేన సీనియర్ నాయకులు కె శ్రీనివాస్ రాజు , గుమ్మడి శంకర్,తురుబిల్లి విజయ్ కుమార్,గురజాడ వెంకటేష్, ముచ్చకర్ల శ్రీను, కొట్యాడ అయ్యప్ప, బోగాది దేవా, గుమ్మడి దారబాబు, మల్ల రాజు, రాజు , సురేష్ పాల్గొన్నారు మండలంలో ఉ న్న ప్రతి జనసైనికులు పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి హాజరై పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోరారు

## మీ ఓటు చోరీ అయిందా ?



మీ ఓటు చోరీ అయిందా? మీ ఓటు ఎవరో వేసేసారా? మీకు తెలిసిన వాళ్ల ఓట్లు రెండు, మూడు చోట్ల ఉన్నాయా?మన ప్రాంతంతో సంబంధం లేని వాళ్లు వచ్చి ఓట్లు వేసిన ఆధారాలు మీ దగ్గర ఉన్నాయా? vizageastcongress@ gmail.comకి వివరాలు మెయిల్ లో పంపించండి లేదా 6305821260 వాట్సాప్ నెంబర్ కి వివరాలు పంపించండి అని విశాఖ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటనలో కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో వేలల్లో దొంగ ఓట్లు ఉన్నాయని అనేక ఆరోపణలు వచ్చాయని, అందరు కలిసి బయటపెట్టాల్సిన సమయం వచ్చిందని ప్రియాంక ప్రజలకు పిలుపునిచ్చారు.



## పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలి

- చిరుతిళ్ళకు, చరవాణిలకు దూరం పెట్టాలి

- ప్రముఖ వైద్యులు డా. ఎస్. హారిక

అరసవల్లి - (జయ జయహే)

జేమ్స్ హాస్పిటల్ ఆద్వర్యంలో అరసవల్లి రోడ్డులో గల డా. ఐ.మోహనరావు క్లినిక్ లో, అరసవల్లి పరిసర ప్రాంత పిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగముగా ప్రముఖ వైద్యులు ఎస్.హారిక మాట్లాడుతూ ఎదుగుతున్న పిల్లలకు, బలమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని, వీలైనంత వరకు చిరుతిళ్ళకు, చరవాణిలకు దూరం పెట్టాలన్నారు. బయట దొరికే చిరుతిళ్ళకు అలవాటుపడితే, బలమైన ఆహారానికి దూరమౌతారని, అది పిల్లల ఎదుగుదలకు, ఉత్సహంగా ఉండటానికి ఆటంకం కలిగిస్తాయన్నారు. డా.ఐ.మోహనరావు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం పరితపిస్తారని, ఈ రోజు పిల్లల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించటం బాధ్యతాయుతమన్నారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకున్నారన్నారు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసిన అనంతరం, ఉచితంగా మందులను అందజేశామన్నారు. ఈసందర్భంగా డా. ఇంజరాపు మోహన్ మాట్లాడుతూ పిల్లలకు చరవాణి అందించటం శ్రేయస్కరం కాదని, ఎక్కువగా కంటి సంబంధిత పిల్లలు, వైద్య శిబిరానికిబ్ రావటం బాధాకరమన్నారు. అనంతరం పిల్లల తల్లితండ్రులకు, పిల్లల ఆరోగ్యంపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరంలో మదర్ అండ్ చైల్డ్ ఎగ్జిక్యూటివ్ వి. లక్ష్మణరావు, ఇంజరపు క్లినిక్ సహాయక సిబ్బంది, జేమ్స్ వైద్యశాల సిబ్బంది, స్థానిక పిల్లలు,



## హర్ ఘర్ తిరంగా ఉద్యమానికి విశేష స్పందన

ఎంపీ డాక్టర్ సి.ఎం రమేష్

అనకాపల్లి (జయ జయహే)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన హర్ ఘర్ తిరంగా ఉద్యమం దేశవ్యాప్తంగా దేశభక్తిని నూరిపోస్తున్న నేపథ్యంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ గురువారం వారి నివాసంలో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగ సి.ఎం రమేష్ మాట్లాడుతూ త్రివర్ణ పతాకం మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని ఇది ఎగురుతూనే ఉండాలి, భారత్ అభివృద్ధి చెందుతూనే ఉండాలి అని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి వెలుగులు రగిలించే ఈ ఉ ద్యమం, మన దేశ ఐక్యత, అఖండతను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.'హర్ ఘర్ తిరంగా' ఉద్యమం ద్వారా ప్రతి ఇంట్లో జాతీయ పతాకం ఎగరవేయడం ద్వారా ప్రజల్లో గొప్ప దేశభక్తిని చాటుకునే అవకాశం లభిస్తుందన్నారు.దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేళ, ప్రజలంతా ఒకటిగా కలిసి పతాకాన్ని గౌరవించడం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ఎంతో గౌరవదాయకమని పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన





సింహాచలం జయ జయహే

ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా లిశ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణ పుష్పార్చన , సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.





## గర్భిణీ ఆవుకు కొత్త జీవం పోసిన సత్య సాయి భక్తులు

ఉక్కునగరం (జయ జయహ)

ఉక్కునగరం టౌన్షిప్ సెక్టార్-1లో గురువారం తెల్లవారుజామున కేంద్రియ విద్యాలయ ప్రాంగణం ప్రవేశ ద్వారం దగ్గర ఉన్న ఓపెన్ సంప్‌లో ఒక ఆవు పడిపోయిన సంగతి ఉక్కునగరం శ్రీ సత్య సాయి సేవా సమితి జాయింట్ సర్వీస్ కోఆర్డినేటర్ రామచంద్రరావు గమనించారు. తక్షణమే రామచంద్రరావు శ్రీ సత్య సాయి భక్తులైన విశాఖ ఉక్కు కర్మాగార ఉద్యోగులను సమీకరించి, తాడు మరియు ఉక్కు పైపుల సాయంతో ఆవును సురక్షితంగా బయటికి తీశారు. ఆ ఆవు గర్భవతి కాగా, త్వరలో ప్రసవం ఉండటంతో, శ్రీ సత్యసాయి పాలెం నివాసి, భగవాన్ శ్రీ సత్యసాయి భక్తుడైన వెటర్నరీ వైద్యుడు డాక్టర్ చిరంజీవిని మురుగానందం తీసుకువచ్చి, ఆవుకు ఇంజెక్షన్లు, ప్రథమ చికిత్స మొదలైన వైద్యం అందించారు. తరువాత, ఓపెన్ వ్యాన్ ను అద్దెకు తీసుకుని ఆవును దేవడ గ్రామానికి చెందిన ఆవు యజమాని వద్దకు పంపించారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థల సేవాదళ్ సభ్యులు రామచంద్రరావు, మురుగానందం చూపిన ఈ మానవతా హృదయం, సేవాభావాన్ని ఉక్కునగర వాసులు ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థల సేవాదళ్ సభ్యులు రామచంద్రరావు, మురుగానందం భగవంతుడు వారికి గోసేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి జయ జయహే





సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ వర్తించని 19 మంది అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 13 లక్షల 64 వేల 6 వందల 64 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సీఎం సహాయ నిధిని మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, కొరిపోల రాము నాయుడు , బొద్దపు శ్రీనివాసరావు , పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ సింహాచలం నాయుడు , జగన్మోహన్ , ఆర్ఎస్ నాయుడు , రాపర్తి కిషోర్ , గండి దుర్గాప్రసాద్ , సబ్బవరపు రవి , వెన్నెల నరేష్ , లెక్కలు అప్పలనాయుడు , ఎంపీటీసీ కొండా జి , సర్పంచ్ పడాల వెంకటరమణ, ఎంపీటీసీ నూకరాజు , ఇందల అశోక్ , వెలుగు అనిల్ ,మంతా నాగసుధ , వరూధిని , అంబటి వెంకటేశ్వరరావు ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విలువలతో కూడిన సమాజానికి తోడ్పాటు ఇవ్వాలి

## సీనియర్ సిటిజన్స్‌కు ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి

### విశాఖ ఉక్కు రిటైర్డ్ ఉద్యోగులకు కొత్త పింఛన్ అమలు

### ఈ నేపథ్యంలో కృతజ్ఞతా ర్యాలీ, సమావేశం

**విశాఖపట్నం**



సీనియర్ సిటిజన్స్ తమ అనుభవం, క్రమశిక్షణను తర్వాత తరాలు వాళ్ళకి అందించాలని ఎంపీ శ్రీభరత్ ఆకాంక్షించారు. తద్వారా విలువలతో కూడిన సమాజం రూపు దిద్దుకుంటుదన్నారు. విశాఖ ఉక్కు లో పని చేసిన రిటైర్డ్ ఉద్యోగులు కొత్త పింఛను పూర్తి స్థాయిలో గత రెండు నెలల నుంచి వస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ బీచ్ రోడ్డులో కృతజ్ఞతా ర్యాలీని గురువారం ఉదయం నిర్వహించారు. ఆర్కే బీచ్ లోని నందమూరి తారక రామారావు విగ్రహం నుంచి విక్టరీ ఎట్ సి మెమోరియల్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబికా సీగ్రీన్ హోటల్ లో నిర్వహించిన సమావేశానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలపై స్టడీ చేసి పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తూనే ఉంటానని తెలిపారు. అదే విధంగా ఉక్కు రిటైర్డ్ ఉద్యోగుల అర్థిక సమస్యను తన దృష్టికి ఉక్కు అధికారుల సంఘం, మరి కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు తీసుకువచ్చారన్నారు. తాను వెంటనే కేంద్ర కార్మిక శాఖ మంత్రితో, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి విశాఖ ఉక్కు లో పదవి విరమణ పొందిన వేలాది మందికి హెయిర్ పెన్షన్ రావడంలో తన పాత్ర ఉండటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. విశాఖ ఉక్కు సమస్యలపై నిరంతరం చర్చిస్తూనే ఉంటానని అధికారులు సంఘం కూడా ఎప్పటికప్పుడు సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తూనే ఉందని తెలిపారు. ఉక్కు అధికారుల సంఘం అధ్యక్షులు కాటం ఎస్ ఎస్ చంద్రరావు మాట్లాడుతూ సరైన సమయంలో పల్లా శ్రీనివాస్,భరత్, రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకోవడంతో దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం అయిందని తెలిపారు. అలాగే రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ విశాఖ ఉక్కు ఎస్ బి ఎఫ్ పెన్షన్ విషయంలో చాలా కృషి చేశారని , గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ విషయంలో కూడా చాలా సహాయం చేశారని ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి కే వి డి ప్రసాద్ మాట్లాడుతూ ఈపీఎస్ 95 హయ్యర్ పెన్షన్ విషయంలో ఈ నాయకులు చేసిన కృషిని ఉక్కు ఉద్యోగులు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని తెలిపారు. అదే విధంగా 2023-24 సంవత్సరాలలో డిమాండ్ లెటర్ వచ్చినా సరైన సమాచారం లేక పెన్షన్ విషయంలో స్పష్టత లేక సుమారు 1100 మంది కట్టలేకపోయారని వారికి మరొక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ఉక్కు ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో విలీనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల ప్రతినిధి వాసా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైగా ఉక్కు పరిశ్రమలో పనిచేసే రిటైర్ అయిన అనంతరం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేలాది మంది ఉద్యోగులకు ఈ హయ్యర్ పెన్షన్ పునర్జన్మ లాంటిదని ఇందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అగనంపూడి ప్రతినిధి గజేంద్ర రావు మాట్లాడుతూ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కి ,ఎంపీ భరత్ కి మల్లేశం కి ముందు నుంచి ముందుండి నడిపించిన ఉక్కు అధికారులు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంసీఏ చైర్మన్ వీకే తోమర్ మాట్లాడుతూ 2016 నుంచి ఎన్సీఓఏ , ఎన్ సి ఆర్ లు సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులైన కపిల్ సిబాల్ , రమణి , వికాస్ సింగ్ తదితర న్యాయవాదులతో సుమారు మూడు కోట్లకు పైగా వెచ్చించి ఆరు సంవత్సరాల న్యాయపోరాటం అనంతరం గౌరవ సుప్రీంకోర్టు వారి దగ్గర నుంచి హైయర్ పెన్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగిందన్నారు.సి బి టి నెంబర్ మల్లేశం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం హైయర్ పెన్షన్ ఆప్షన్ ను సుమారు 1100 పైగా ఉన్న ఎక్సెంప్టెడ్ ట్రస్టు ల నుంచి 17 లక్షల మందికి పైగా ఎంచుకున్నారని అందులో కేవలం నాలుగు లక్షల మందికి మాత్రమే అర్హులుగా ఈపీఎఫ్ఓ ధ్రువీకరించిందని తెలిపారు. విశాఖ ఉక్కును తొలత తిరస్కరించినప్పుడు సిబిటి ట్రస్టు సమావేశంలో ఈ అంశంపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని గట్టిగా పట్టు పట్టడం జరిగిందని మినిట్స్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే వేదికపై ఎంపీ భరత్ , సి బి టి మెంబర్ సుంకరి మల్లేశం, ఎన్సిఓఏ చైర్సన్ వి కే తోమర్ ను ఘనంగా సత్కరించారు.



# ప్రతీ భారతీయుడి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### కార్పొరేటర్ గంటా అప్పలకొండ

**భీమిలి (జయ జయహే)**

ప్రపంచ దేశాల్లో గర్భించదగ్గ దేశం భారతదేశమని భీమిలి జోన్ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు భీమిలి జోనల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో కలసి కార్పొరేటర్ గంటా అప్పలకొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ బహుభాషా దేశంగా, సర్వమత సమ్మేళన దేశంగా ప్రపంచ దేశాల్లోనే భారతదేశంకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. ప్రపంచానికి శాంతిని అందించిన గొప్ప దేశం భారతదేశమని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ భారతీయుడి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని అన్నారు. దేశ ఐక్యత, దేశ భక్తి, జాతీయ గర్వాన్ని పెంపొందించడానికి యువత ముందుకు రావాలని అన్నారు. భారతదేశం సుసంపన్నమైన, బహువిధమైన దేశమని అన్నారు. దేశం సగర్వంగా అభివృద్ధి చెందుతుందని ఇప్పుడు ప్రపంచ దేశాలు అన్నీ భారత్ వైపు చూస్తున్నాయని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, మేస్త్రి రేగాని రవి, వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు సురేష్, మనోజ్, త్రివేణి, శివ, ప్రసాద్ పాల్గొన్నారు.



# అరాచకాన్ని తరిమి కొట్టిన పులివెందుల

### బీమాల భాస్కర్ ముదిరాజ్, సింగిల్ విండో చైర్మన్

**తొట్టంబేడు.జయజయహే**

గడచిన ఐదు దశాబ్దాలుగా పులివెందుల పరిసర ప్రాంతాలలో ఆటవిక సంస్కృతిని ప్రవేశపెట్టి,భారత రాజ్యాంగాన్ని కాదని,తన తాత రాజారెడ్డి సృష్టించిన ప్రత్యేకమైన చట్టాలతో జగన్ రెడ్డి చేస్తున్న అరాచక చర్యలను పులివెందుల ప్రజలు నేడు ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టారని తంగేళ్ళ పాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ కొనియాడారు. ప్రజాస్వామ్యయుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి 6,033 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం, అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల తేడాతో గెలిచి జగన్ ఇలాకాలో ప్రజాస్వామ్యానికి ఊపిరి పోశారని హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతే పులివెందుల జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ఘనవిజయం అని, దీనితో పులివెందుల నియోజకవర్గంలో రాజారెడ్డి రాజ్యాంగం అంతం ప్రారంభమైంది అని తెలిపారు.. గత ముప్పై ఏళ్లుగా పులివెందులలో జగన్ అరాచకం ఎలా రాజ్యమేలిందో ప్రజలందరికీ తెలుసునని, అక్కడ ఎప్పుడు ఎన్నిక జరిగినా ప్రత్యర్థులను నామినేషన్ వేయనివ్వకుండా అడ్డుకోవడం, ఒకవేళ పోలింగ్ అనివార్యమైనా ప్రజలను ఓటు వేయనిచ్చే వారు కాదని, ఇన్నాళ్లకు కూటమి ప్రభుత్వ పుణ్యమా అని పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు వేయడం, ఓటింగ్ జరగడం అనేది భారత రాజ్యాంగం సాధించిన విజయంగా చెప్పవచ్చు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం మరియు శివ పాల్గొన్నారు.




# మక్కువలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మక్కువ, ( జయజయహే)**

మండల కేంద్రంలో మక్కువలోని గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీపీ మర్రి పారమ్మ, జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను చేతపట్టుకొని ర్యాలీ చేపట్టారు. శుక్రవారం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఘనంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భరత్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ, జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు, అటవీ శాఖ అధికార సిబ్బంది ,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి రోజున గోపూజా కార్యక్రమాలు

### డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

**నంద్యాల (జయ జయహే)**



ఈ నెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో గోపూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం మరియు కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంనందు, కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానము మరియు గోశాల నందు, ఆదోని మండలం సలకలకొండ నందు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు, ఇందుకు సంబంధించిన బ్యానర్లను స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు విజయ చంద్రుడు, ధర్మ ప్రచారకులు జయదేవానందస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ వద్ద పార్కింగ్ ప్రారంభం

**అనకాపల్లి , జయ జయహే**

అనకాపల్లి అరటిపళ్ళు మార్కెట్ వద్ద డీసిఎంఎస్ స్థలం లో ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాన్ని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, డీసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# వధువరులను ఆశీర్వదించిన చొక్కాకుల

**సబ్బవరం (జయ జయహే)**

సబ్బవరమునకు చెందిన పెద్దగాడి రాజీవ్ కుమారుడు చి!! రాజీవ్ శైలుజ ల వివాహం చోడవరం సాయిదేవి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి వికె పిసిపిఐఆర్ యుడిఏ మాజీ చైర్ పర్సన్ చొక్కాకుల వెంకటరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకం సాధించిన చైతన్య

**దేవరాపల్లి, జయజయహే**




మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.చైతన్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. చీరాలలో జరిగిన 36వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో చైతన్య చక్కని ప్రతిభ కనబరిచి, లాంగ్ జంప్, షాట్ పుట్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులు అభినందించారు.

# గిరిజన విద్యార్థిని మృతి

### కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి : గిరిజన సంఘాలు డిమాండ్

**పాచిపెంట, జయజయహే:**



పాచిపెంట మండలం గరేళ్ల వలస గ్రామానికి చెందిన తండాసి కీర్తన సాలూరు గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గిరిజన విద్యార్థిని అకాల మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే ఐటిడిఏ పార్వతీపురం పరిధిలో గల గిరిజన సంక్షేమ బాలికల పోస్ట్మెట్రిక్ వసతి గృహంలో ఉంటున్న దండాసి కీర్తన శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం ఎల్ టి మొదటి సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థిని ఆరోగ్యం బాగోలేదని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సాలూరులో ఆగస్టు 11వ తేదీన సోమవారం నాడు కాలు నొప్పులని జాయినింగ్ చేశారు. అయితే గిరిజన విద్యార్థినికి 13వ తేదీ వరకు ట్రీట్మెంట్ సాలూరు ఏరియా ఆసుపత్రిలో చేశారు. బుధవారం నాడు సాయంత్రం గిరిజన విద్యార్థినికి డిశ్చార్జి చేశారు. ఈరోజు అనగా గురువారం నాడు(14-08-2025) ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో గిరిజన విద్యార్థిని దండాసి కీర్తన మరణించింది. ఈ గిరిజన విద్యార్థిని మరణానికి గల కారణాలు తెలియటం లేదు. దండాసి శివుడుకి కుమార్తె కుమారుడు ఇద్దరు సంతానం కలరు. కుమార్తె దండాసి కీర్తన మరణంతో తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకున్నారు. ఐటీడీఏ పార్వతీపురం గిరిజన విద్యార్థులు మరణాలకు అరికట్టేందుకు ఐటిడిఏ పార్వతీపురం వారు ఆరోగ్య కార్యకర్తలు నియమించాలని, అలాగే మృతి చెందిన దండశి కీర్తన కుటుంబానికి ఐటీడీఏ పార్వతీపురం మరియు ప్రభుత్వం వారు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని పడాల తమ్మయ్య, అధ్యక్షులు, ఆదివాసీ సంఘాల సమైక్య మరియు మంచాల ఈశ్వరరావు, అధ్యక్షులు. మన్యం గిరిజన సేవా సంఘం వారు డిమాండ్ చేశారు. దండాసి కీర్తన మరణాన్ని గల కారణాలు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి గిరిజన సంక్షేమ శాఖ, ఉపసంచాలకులు విచారణ చేయాలని సంఘాల తరపున కోరుతున్నారు.

# 12వ తేదీ ప్రజాస్వామ్యంలో బ్లాక్‌డే..

- అక్కడ జరిగింది పోలింగ్ కాదు రిగ్గింగ్..
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఫైర్.
- చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడు..
- డీఐజీ కోయ ప్రవీణ్ వ్యవహరించిన తీరు వ్యవస్థకే మచ్చ..
- కడప ఎంపీని నిర్బంధించి, మంత్రిని మాత్రం సెగ్మెంట్‌లో తిరగనిస్తారా..?
- ప్రభుత్వానికి ఎందుకు ఇంత అభద్రతా భావం..?
- చంద్రబాబు ఇంతగా దిగజారిపోతాడని అనుకోలేదు..
- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం.



**విశాఖపట్నం, జయజయహే**

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ఎన్నిక జరిగిన 12వ తేదీ ప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా మిగిలిపోతుందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అక్కడ జరిగింది పోలింగ్ కాదు, రిగ్గింగ్ అని అన్నారు. ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించిన చంద్రబాబు చరిత్రలో దోషిగా నిలిచిపోతాడని అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇంత అభద్రతాభావంతో ఉన్నాడని, అందుకే ఇలా దిగజారిపోతాడని అనుకోలేదని అన్నారు. వ్యవస్థలను భ్రష్టుపట్టించేలా ప్రభుత్వం ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలకు అర్థాన్నే చంద్రబాబు మార్చేశారు. ఎన్నికల అధికారులు, పోలీసులతో ప్రభుత్వం కుమ్మక్కై దొంగ ఓట్లతో గెలిచింది. ఎందుకు ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇంత అభద్రతతో వ్యవహరించింది.? మాది మంచి పాలన అని చెప్పుకునే ప్రభుత్వం ఎందుకు ప్రజాతీర్పును కోరకుండా, వ్యవస్థలను భ్రష్టు పట్టించి, అడ్డదోవలో గెలుపొందేందుకు తెగించింది..? ఎన్నికలు అంటేనే నిస్పక్షపాతంగా ఉండాలి. స్థానిక ఎంపీని పోలీసులు ఉదయం నుంచే అదుపులోకి తీసుకుని ఆంక్షలు విధించారు. కానీ కూటమి ప్రభుత్వంలోని మంత్రి, ఎమ్మెల్యేలు స్వేచ్ఛగా తమతో వందల కార్యకర్తలను వెంట పెట్టుకుని సెగ్మెంట్‌లో తిరుగుతుంటే, వారికి పోలీసులు భద్రత కల్పించారు. ఓటు హక్కు కోసం పోలింగ్ కేంద్రాలకు వెళ్ళిన ఓటర్ల నుంచి స్లిప్‌లను లాక్కుని, పక్క నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారు. టీడీపీలో మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ వంటి పదవుల్లో ఉన్న నాయకులే దొంగ ఓటర్ల అవతారం ఎత్తితే, ఆ పక్కనే కలెక్టర్, డీఐజీ, డీఎస్పీ, సీఐ వంటి అధికారులు ఉండి వారితో ఓట్లు వేయించారు. పైగా ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయంటూ వారే ప్రకటించుకుంటున్నారు. ఈ ఎన్నికలు



ప్రజాస్వామ్యానికి బ్లాక్‌డే. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి పరిణామాలు జరగాలని కోరుకోకూడదు. మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పెట్టిన ఫోటోలోనే దొంగ ఓటరు చాలా స్పష్టంగా కనిపిస్తున్నారు. దీనినేమంటారు?

**- వైయస్ జగన్ వ్యాఖ్యల్లో తప్పేముందీ..?**

కూటమి ప్రభుత్వానికి తమ పనితీరు మీదే నమ్మకం లేదు. తమ గెలుపు మీద అంతకంటే నమ్మకం లేదు. అందుకే దౌర్జన్యాన్ని, పోలీసులను నమ్ముకున్నారు. ఇటువంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదు. ఒక చిన్న మండల స్థాయి ఎన్నికలకు ఇంతగా దిగజారిపోవాలా? దీనివల్ల ప్రభుత్వంకు ఏమైనా ఇబ్బంది ఏర్పడుతుందా? వ్యవస్థలనే నష్టపరిచేలా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తీరు అత్యంత ప్రమాదకరం. ఈ పరిణామాలనే మాజీ సీఎం వైయస్ జగన్ తీవ్రంగా ప్రశ్నించారు. ఇంత వయస్సు వచ్చిన సీఎం చంద్రబాబుకు బహుశా ఇవే చివరి ఎన్నికలు కూడా కావచ్చు, జనం మంచిగా చెప్పునే పనులు చేయాలే కానీ ఇలాంటి మచ్చ తెచ్చుకునేలా చేస్తారా అని ప్రశ్నిస్తే తెలుగుదేశం వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వైయస్ జగన్ మాట్లాడిన దానిలో తప్పేముందీ? చంద్రబాబు చేసిన ఇటువంటి అప్రజాస్వామిక విధానాల వల్ల ఆయన చరిత్రలో మచ్చపడిన నేతగా నిలిచిపోతాడు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు కనీసం పోటీ చేసిన అభ్యర్థికి కూడా అవకాశం ఇవ్వరా? పక్క నియోజకవర్గంకు చెందిన టీడీపీ నాయకులను తీసుకువచ్చి, క్యూలైన్లలో నిలబెట్టి వారితో ఓట్లు వేయించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టారు. వీరంతా దొంగ ఓటర్లు అని మేం చెబితే వారిపై చర్యలు ఏవీ? పులివెందుల్లో జరిగింది రిగ్గింగ్.

**డీఐజీ కోయ ప్రవీణ్ తీరు దారుణం:**

కోయ ప్రవీణ్ డీఐజీ స్థాయి అధికారిగా వ్యవహరించిన తీరు దారుణం. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన ఒక అధికారి ఏకపక్షంగా వ్యవహరించే తీరు ఇదేనా? కడప పార్లమెంట్ సభ్యుడిని ఉదయం నుంచి నిర్భందంలోకి తీసుకుంటారు. కూటమి ప్రభుత్వంలోని మంత్రిని మాత్రం పోలీస్ బందోబస్త్ మధ్య సెగ్మెంట్‌లో విచ్చలవిడిగా తిరిగేందుకు అనుమతిస్తారు. ఇటువంటి వారి వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుంది. సీఎం చంద్రబాబుకు ఇంత అభద్రతాభావం ఉందని అనుకోలేదు.

ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కె. కె. రాజు, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## తెనుగుపూడిలో స్వచ్ఛ సర్వేక్షణ

**దేవరాపల్లి, జయజయహే**

మండలంలోని తెనుగుపూడి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కార్యక్రమం విస్తృత పర్యవేక్షణలో చేపట్టారు. ప్రభుత్వ పాఠశాల రికార్డులు, టాయిలెట్ సౌకర్యాలు, అంగన్వాడి సెంటర్ టాయిలెట్స్‌ను పరిశీలించారు. గ్రామ ప్రజలందరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగిస్తున్నారా, డ్రైనేజీ వ్యవస్థను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తున్నారా, వీధుల పరిశుభ్రతను కొనసాగిస్తున్నారా అనేదానిపై ఆరాతీశారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రానికి తరలించడం, అక్కడ వర్మి కంపోస్ట్ తయారీ పరిస్థితుల్ని పరిశీలించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి పైపులైన్లు కల్పించారా, అంటువ్యాధుల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నారా, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా అనే అంశాలపై కూడా సమీక్ష సాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కామరాజు, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎంఆర్పీడి పైడిరాజు, సచివాలయ సిబ్బంది, వెలుగు వివో ఉప్పు రమణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఏ పి ఎల్ క్రికెట్ టీం

క్రికెట్ టీంకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు

**సింహాచలం, జయజయహే**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనార్థం ఏ పి ఎల్ సింహాద్రి వైజాగ్ లయన్స్ క్రికెట్ జట్టు సభ్యులు గురువారం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు జట్టు సభ్యులకు సాదర స్వాగతం పలికారు. ముందుగా భక్తులందరితో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్న క్రికెట్ జట్టు సభ్యులకు, వేద పండితులచే వేద ఆశీర్వచనం. కల్పించి తరువాత స్వామివారి ప్రసాదాలు జట్టు సభ్యులకు ఆలయ అధికారులు అందజేశారు.

## ఆక్రమణ చేశారు.. వరినాట్లు వేశారు

- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి

**దేవరాపల్లి, జయజయహే**





ప్రభుత్వ భూముల్లో రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టిన కొంతమంది కబ్జాదారులు దర్జాగా ఆక్రమణకు పాల్పడుతున్నారు. అంతటితో ఆగకుండా ఆక్రమణ భూమిలో ఖరీఫ్ వరి నాట్లు కూడా వేశారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు చోద్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పెదనందిపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 73-2లో ప్రభుత్వ భూమి(బొంతువానిబంధ) ఎ.9.08 సెంట్లు భూమి ఆక్రమణకు గురైందని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఈ ప్రభుత్వ భూమి మొత్తం ఆక్రమణకు పాల్పడి, ఆక్రమణదారులు ఏకంగా ఖరీఫ్ వరినాట్లు వేశారు. ఈ విషయమై స్థానికులు రెవిన్యూ అధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. కాసులకు కక్కుర్తి పడ్డ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు పలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కళ్ళు తెరిచి ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- -లోతట్టు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సూచికలు
- -కవిరిపల్లి గోముఖీ, దుగ్గేరు ఆడారిగెడ్డల వద్ద రెవిన్యూ సిబ్బంది గస్తీ
- -కొత్తవలస డాం పై రాకపోకలు నిరోధించేందుకు స్ట్రెంచ్ కటింగ్
- -భారీ వర్షాల హెచ్చరిక పై ప్రమాద నివారణకు గ్రామాల్లో దండోరా
- -మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్

**మక్కువ (జయజయహే):**



రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నందున మండలంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పార్వతీపురం మంజం జిల్లా మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్ సూచించారు. గురువారం నాడు తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక ఆదేశాల మేరకు మండలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు రెవిన్యూ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేయనునట్టు వివరించారు. భారీ వర్షాల వల్ల మండలంలో ఎక్కడ ఆస్తి నష్టం , ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో దండోరా వేయిస్తున్నట్టు తెలిపారు. భారీ వర్షాల దృశ్య సంబంధిత విఆర్వోలతోపాటు వీఆర్ఏ లను ఆయా గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలంటూ ఆదేశాలు జారీ చేనున్నట్లు వివరించారు. వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది విధిగా విధులకు హాజరు కావాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. భారీ వర్షాలు కురిసే హెచ్చరిక నేపథ్యంలో మండలంలో కవిరిపల్లి కాజ్ వే వద్ద గోముఖీ నదీ ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రమాద నివారణ చర్యలో భాగంగా భారీగా వరద నీరు వచ్చే సమయంలో రాకపోకలు నిరోధించే చర్యలు చేపట్టున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు రెవెన్యూ సిబ్బందిని అక్కడ ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే భారీ వర్షాల కారణంగా కొండవాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున , దుగ్గేరు వద్ద గల ఆడారుగెడ్డ ప్రవాహ అంచనాలు వేసి గిరిజన ప్రజల రాకపోకలను నిలుపుదల చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే పార్వతీపురం - మక్కువ మండలాలకు రాకపోకలు సాధించే కొత్తవలస ఆనకట్టపై రాకపోకలు నిరోధించేందుకు స్ట్రెంజ్ కటింగ్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే సమయంలో పిడుగులు, ఉరుములు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, ఇండ్లలో నివాసం ఉండరాదని గ్రామాల్లో దండోరా ద్వారా రెవెన్యూ శాఖ హెచ్చరికరికలు జారీ చేయడం జరుగుతుందన్నారు. భారీ వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలం పనులకు వెళ్లే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో 24 గంటలు అందుబాటులో ఉండడం జరుగుతుందని మక్కువ మండల తహశీల్దార్ కె భరత్ కుమార్ తెలిపారు.




## దేవరాపల్లిలో 100 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ

**దేవరాపల్లి, జయజయహే**

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని దేశవ్యాప్తంగా చేపడుతున్న "హర్ ఘర్ తిరంగా యాత్ర" లో భాగంగా దేవరాపల్లిలోని తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ గురువారం పాఠశాల ఆవరణలో జెండా ఊపి భారీ హర్ ఘర్ తిరంగా యాత్రను ప్రారంభించారు. 100 మీటర్ల జాతీయ జెండాతో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్టర్ పాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకతాటిపై నడిచిన ఈ ర్యాలీ, దేశభక్తి జ్వాలను రగిలించిందన్నారు. మన జాతీయత, భిన్నత్వంలో ఏకత్వం, స్నేహబంధం, అలాగే ఎందరో త్యాగధనుల త్యాగస్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఈ యాత్ర స్థానికంగా విశేష స్పందన లభించింది. పలువురు ప్రజలు జాతీయ పతాకానికి వందనం చేస్తూ, ఈ చారిత్రాత్మక క్షణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి బి. ఉమామహేశ్వరరావు, పిఈటి జి.తరుణేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉత్సాహంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**శ్రీకాళహస్తి,జయజయహే**

పట్టణంలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, బేరి వారి మండపం నుండి నాలుగు మాడ వీదులలో జాతీయ జెండాలతో నాయకులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ కన్వీనర్ మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

For a pure tomorrow... జయహే

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

-వ్యవసాయ రంగానికి ఆర్థిక చేయూత ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

-అన్నివేళలా..అన్ని విధాలా అన్నదాతకు అండగా ఉంటాం

-రైతు ప్రయోజనాలకు కట్టుబడి సంక్షేమ పథకాల అమలు

-అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా తొలి విడతలో 7 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశాం

-రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరింది

-గత ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించింది

-గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుతూ.. సుపరిపాలన అందిస్తున్నాం

-టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి నుంచి కోటబొమ్మాళి వరకు ట్రాక్టర్లతో రైతన్నల కృతజ్ఞత ర్యాలీకి విశేషస్పందన

-తరలి వచ్చిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు

సంతబొమ్మాళి, జయ జయహే





సంతబొమ్మాళి మండలం, పాలేశ్వర స్వామి గుడి నుంచి కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకూ రైతులు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికల హామీలో భాగంగా అన్నదాత - సుఖీభవ పథకానికి సంబంధించి తొలి విడత నిధులు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర రైతులకు లబ్ధి చేకూరింది. ఇందుకు కృతజ్ఞతగా నిర్వహించిన ర్యాలీకి రైతులు తరలి వచ్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. నిర్ధిష్ట ప్రణాళికతో రూపొందించిన అన్నదాత సుఖీభవ పథకం తమకు ఎంతో ఆదరవుగా నిలిచిందని పేర్కొంటూ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల మేర సాగిన ఈ కృతజ్ఞతా ర్యాలీ అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యాలను తెలియజేస్తూ, ఇందుకు తీసుకుంటున్న చర్యలను అంకెలతో సహా అందరికీ అర్థం అయ్యే విధంగా వివరించారు. అలానే గత ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని తూర్పారబట్టారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలన్నింటినీ 90 శాతం అమలు చేశామని అన్నారు. అన్నదాతలకు అండగా నిలిచి వారికి పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం ఏటా రైతులకు 20 వేల రూపాయలు అందజేయనుందని వెల్లడించారు. తొలివిడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేల రూపాయలు చొప్పున ప్రతి రైతు ఖాతాలో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పునరుద్ఘాటించారు. తల్లికి వందనం పథకం అమలులో భాగంగా ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు చొప్పున ఇచ్చామని తెలిపారు. ఇందుకు భిన్నంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి పథకం అన్నది బడికి వెళ్లే పిల్లలుంటే, అందరికీ ఈ పథకం ఇస్తామని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మాట మార్చి...ఇంటికి ఒక్కరికే పరిమితం చేసి, చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఏటా రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నామని అన్నారు. ఈ నెల ఆగస్టు 15న స్త్రీ శక్తి పథకం కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం కానుందన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని, క్యాంటీన్ లు పునఃప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

**కన్నుల పండుగగా కృతజ్ఞతా ర్యాలీ.......**

“గత ప్రభుత్వ అరాచక పాలనతో గాడి తప్పిన వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికీ, వారి వికాసానికీ కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. విత్తనాల నుంచి విక్రయం వరకు రైతుల వెంట ఉండి అండగా నిలుస్తుంది. పంట ఇంటికి చేరాక ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులకు సంబంధిత నగదు వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఇందులో ఎటువంటి అనుమానాలకూ తావు లేదు” అని అన్నారు. మొత్తం .....ట్రాక్టర్లతో 8 కిలోమీటర్ల మేరకు సాగిన ఈ కృతజ్ఞతా ర్యాలీ ఆసాంతం కన్నుల విందుగా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

# శంబర పణుకు వీధి రోడ్డు నిధులు రద్దు పై ధ్వజం





-తీర్మానాలు ఇచ్చిన పనులకే టికానా లేదా.?

-శంబర పణుకు వీధి రోడ్డు పనులు ఎందుకు రద్దు చేశారు.?

-పి ఆర్ , జె ఈ రంజిత్ ను నిలదీసిన జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు

-తల్లికి వందనం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పిలిచి అవమానిస్తారా.?

-కొంతమంది ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంపై ఎంఈఓ ని నిలదీత.!

- కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పెరుతో చెల్లించిన రెండు లక్షల అడ్వాన్స్ సంగతేమిటి.?

-వెలుగు ఏపీఎం ను ప్రశ్నించిన , కాశీపట్నం ఎంపీటీసీ కోట జయమ్మ

-అధికారుల తీరుపై మక్కువ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ధ్వజం.!

మక్కువ, (జయజయహే)

గతంలో జరిగిన సర్వసభ్య సమావేశాల కంటే , గురువారము నాడు జరిగిన సర్వసభ్య సమావేశం కాస్త భిన్నంగా జరిగింది. తీర్మానాలు ఇవ్వకుండా అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. తీరా తీర్మానాలు ఇచ్చిన తర్వాత పనులు చేయకుండా ఎందుకు రద్దు చేస్తున్నారని.? మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు మండల పిఆర్ జేఈ రంజిత్ పై ధ్వజమెత్తారు. గురువారం నాడు మండల పరిషత్ అధ్యక్షురాలు మర్రి పారమ్మ అధ్యక్షతన , మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి ఎన్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో మక్కువ మండల ప సర్వసభ్య సమావేశం జరిగింది. ఉత్తరాంధ్రలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరను దృష్టిలో ఉంచుకొని శంబర గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులకు పంచాయతీ తీర్మానాలు ఇస్తే.. మంజూరైన రోడ్డు పనులు జరపకుండా ఎందుకు రద్దు చేశారని సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు, మండల పంచాయతీ రాజ్ శాఖ జూనియర్ ఇంజనీర్ రంజిత్ ను నిలదీశారు. పనులు జరపకపోవడంతోనే మంజూరైన నిధులు రద్దు కావడం జరిగింది. దీనికి ఎవరు సమాధానం చెప్తారని జడ్పిటిసి మావుడి శ్రీనువాసరావు తో పాటు శంబర ఎంపీటీసీ సభ్యులు తీళ్ల పోలినాయుడు పిఆర్ , జేఈ పై ధ్వజమెత్తారు. తీర్మాణాలు ఇచ్చిన పనులు ఎందుకు ప్రారంభించలేదని వారి సందర్భంగా జేఈని నిలదీశారు. సభ్యులు నిలదీస్తున్న పిఆర్ జెఈ రంజిత్ మాత్రం నవ్వుతూనే సమాధానం చెప్పడం విశేషం.! ప్రారంభించని పనులను కలెక్టర్ రద్దు చేశారని జెఈ తెలిపారు. పనులు చేసేందుకు శంకుస్థాపన కూడా చేశారు.? మరి పనులు ఎందుకు ప్రారంభించలేదని జడ్పిటిసి తో పాటు శంబర ఎంపీటీసీ నిలదీశారు. గ్రామ అభివృద్ధికి తమ పంచాయితీ తీర్మానం ఇచ్చినప్పటికీ , అధికారులు తీరివల్ల మంజూరైన నిధులు రద్దు కావడంపై పిఆర్ జేఈ ని సభ్యులు నిలదీశారు. తల్లికి వందనం కార్యక్రమం మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు తమకు సమాచారం ఇచ్చారు. తీరా అక్కడికి వస్తే.! కార్యక్రమాన్ని జూనియర్ కళాశాలకు మార్చారు. ఇది ప్రజా ప్రతినిధులను అవమానించినట్టు కాదా.? అని జెడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనువాసరావు మండల విద్యాశాఖ అధికారి ఎం శ్యాంసుందర్ ను నిలదీశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను మండుటెండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జూనియర్ కళాశాలకు తరలించడంపై ఎంఈఓ ను నిలదీశారు. ప్రజా ప్రతినిధులను కార్యక్రమాలకు పిలిచి అవమానించడం తగదని ఎంఈఓ పై ధ్వజమెత్తారు. ఇందుకు ఎంఈఓ శ్యాంసుందర్రావు మాట్లాడుతూ.. డీఈవో సూచనలు మేరకే అప్పటికప్పుడు కార్యక్రమాన్ని మార్చడం జరిగిందని తెలిపారు. ఇటువంటి తప్పిదం ఇకముందు జరగకుండా చూసుకుంటామని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకి వెళ్లకుండా తమ ఇష్టం వచ్చిన రీతిలో పాఠశాలకు వెళ్లడం , రావడం చేస్తున్నారు. పాఠశాల పని సమయంలో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్నారు. పాఠశాల సమయం ముగియకముందే పాఠశాల నుండి ఇండ్లకు రావడం జరుగుతుందని జడ్పిటిసి సభ్యులు ఎంఈఓ శ్యాంసుందర్ ను ప్రశ్నించారు.? అటువంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి సూచించారు. సమయపాలన పాటించడం ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమావేశంలో ఎంఈఓ శ్యామ్ సుందర్ రావు తెలిపారు. కాశీపట్నం గ్రామంలో మినీ కూరగాయల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ నిమిత్తం రెండు లక్షల రూపాయలు అడ్వాన్సు చెల్లించారు. ఇంతవరకు ఏ నిర్మాణము జరగలేదని కాశీపట్నం ఎంపీటీసీ కోట జయమ్మ వెలుగు ఏపిఎం , జయ కుమార్ ను ప్రశ్నించారు.? దానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం తన వద్ద ఇక్కడ లేదని ఏపీఎం సమావేశంలో తెలిపారు. తదుపరి మక్కువ విలేకరులు అధికారుల గ్రూపులో సదరు రెండు లక్షల రూపాయలు అడ్వాన్స్ సంబంధించిన సమాచారాన్ని పెట్టడం జరిగింది. సదరు నిధులు గుత్తేదారు ఖాతాలో ఉన్నాయన్నది సమాచారం సార్వంశంగా తెలుస్తుంది. తోటవలస ఎస్ ఎస్ -1 ట్రాన్స్ఫార్మర్ను రోడ్డు సమీపంలోకి మార్చాలని శంబర ఎంపీటీసీ తీళ్ల పోలి నాయుడు ,తోటవలస సర్పంచ్ బెల్లాన కృష్ణమూర్తి విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ ట్రాన్స్ఫార్మర్ ఎప్పుడో పూర్వం ఏర్పాటు చేయడం వల్ల రైతులు ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లే ఎందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పరిశీలించి చర్యలు చేపడతామని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభలో సభ్యులకు వెల్లడించారు. ఈ సమావేశానికి డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ, తహసిల్దార్ కె భరత్ కుమార్లతో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్టీసీ అధికారులు సమావేశానికి హాజరు కావడం పై సభ్యులు ధ్వజమెత్తారు.




## ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగుర వేయాలి

పెదకూరపాడు, జయజయహే

కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా ప్రజలందరి మధ్య సమానత్వాన్ని ఐక్యమత్యాన్ని ప్రోత్సహించవచ్చని జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడులోని జనచైతన్య సమితి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గురువారం జాతీయ జెండాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ జెండా స్వేచ్ఛ సమానత్వం సూచిస్తుందని, జెండాపై ఉన్న ప్రతి రంగు, చిహ్నం భారతదేశ విభిన్న సంస్కృతులను,మతాలను, భావాలను సూచిస్తుందన్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం ద్వారా దేశ పౌరులంతా ఒకే తాటిపై ఉన్నారని,అందరు సమానమని సాటి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,గంజి విజయ్ బాబు,మాదాసు శివకృష్ణ, పాగల్ వెంకటేశ్వర్లు,దాసరి విజయ్ బెన్నిబాబు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

శ్రీకాళహస్తి, జయజయహే



అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో గురువారం రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు నుంచి ట్రాక్టర్లతో నాలుగు మాడవీధుల గుండా జల వినాయకుడు, పొన్నాలమ్మ గుడి మీదుగా ఏపీ సీడ్స్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతలు దగాకు గురయ్యారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎరువుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తుందని వెల్లడించారు. విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు,సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు, ఈ కార్యక్రమంలో తొట్టంబేడు టిడిపి మండల అధ్యక్షుడు రావిళ్ళ ముని రాజా నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, కన్నలి ప్రతాప్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం

కొణతాల రత్నకుమారి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు

ఈ విజయం-వైసీపీకి చెంప పెట్టు, జగన్‌కు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పారు

అనకాపల్లి జయ జయహే



తెలుగుదేశం పార్టీ పులివెందుల మరియు ఒంటిమెట్ట జెడ్పీటిసి ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించి నిజమైన ప్రజాస్వామ్యానికి జీవం పోసారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయ నిర్ణేతలు, ఇది స్పష్టంగా ఈ విజయం చాటింది. జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ప్రజా విజయాన్ని జీర్ణించుకోలేక అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు చెల్లవు, డబ్బుల ద్వారా ప్రజలను కొనలేరు. గత వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు జరిగాయి, ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యింది. పులివెందుల మీ జాగీరు కాదు. సామాన్యుడికి కడుపుమండితే పరాభవం ఇలాగే ఉంటుంది. వివేకా హత్యకు ప్రజలు ఈ విధంగా బదులిచ్చారు. ఈ విజయం సుపరిపాలనలో ముందడుగు, ప్రజల సమిష్టికృషితో సాధ్యమైన ఘన ఫలితం.ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పులివెందుల లో ప్రధానంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్ ఫైలింగ్ చేశారు. గతంలో ఎదుర్కొన్న హింస, భయం, మోసం వాతావరణంతో పోలిస్తే, ఈసారి ప్రజలు పూర్తిగా స్వేచ్ఛగా ఓటు వేయగలిగారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు టిడిపి తరపున ధన్యవాదాలు.గెలిచిన అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి తెలియచేసారు

## వాయులింగేశ్వరుడి సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి,జయజయహే



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి కర్ణాటక హైకోర్టు జడ్జ్ చిల్లకూరు సుమలత కుటుంబ సభ్యులతో గురువారం దర్శనార్థం విచ్చేశారు, వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు,దర్శన ఏర్పాటు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు జ్ఞాపిక అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com